క్లుప్తంగా

18న సర్వాయి పాపన్న జయంతి జరుపుకోవాలి



మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

జమ్మికుంట: మండలంలోని గ్రామగ్రామాన ఈ నెల 18న సర్వాయి పాపన్న జయంతి జరుపుకోవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్, జమ్మికుంట మండల అధ్యక్షుడు పూదరి విజయ్ పిలుపునిచ్చారు. పట్టణంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో చేసి మాట్లాడారు. సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రాబోయే రోజుల్లో గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. గీత కార్మికులు ఐక్యతతో సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మోటబోతుల దేవేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు బుర్ర నర్సయ్యగౌడ్, పూదరి శ్రీనివాస్‌గౌడ్, మోతుకూరి శ్రీనివాస్‌గౌడ్, దాసరి రామ్మూర్తిగౌడ్, దొమ్మటి రాజుగౌడ్, శ్రీపతి సురేశ్‌గౌడ్, పచ్చిమట్ల మొగిలిగౌడ్ పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన



జ్ఞాపిక అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

జమ్మికుంట: పట్టణంలోని దోమకుంట్ల వెంకట్రాజం ఇటీవల మృతి చెందగా ఆయన కళ్లు దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఈసందర్భంగా సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో ఆదివారం నేత్రదానంపై అవగాహన, సంస్మరణ సభ నిర్వహించారు. నేత్రదానం చేస్తే పలువురికి చూపు ప్రసాదించిన వారు అవతారని అన్నారు. ఆయన భార్య విజయలక్ష్మి, కుమారులు, కోడళ్లు, కూతురు, అల్లుడికి ఫౌండేషన్ తరఫున జ్ఞాపిక అందజేసి ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వొల్లాల బాపు శెట్టి, రావికంటి భగవాన్, దేవునూరి సాంబయ్య బంధు,మిత్రులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ



పూజల్లో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో శ్రీహనుమాన్ దేవాలయం పునర్నిర్మాణ పనులను రోటిగూడెం శ్రీహరిమౌనస్వామి వేదపండితుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నేచర్ యూత్ క్లబ్ సభ్యులు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

హుజూరాబాద్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ, జీపీల్లో పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని కోరారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

పారిశుధ్య నిర్వహణ పత్తా లేదు

చొప్పదండి: పట్టణంలోని 12, 13వ వార్డుల్లోని ప్రజలు జ్వరాలతో మంచాన పడ్డా, మున్సిపల్, ప్రజా ఆరోగ్య సిబ్బంది పట్టించుకోవడం లేదని చొప్పదండి బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘం అధ్యక్షుడు సింహాచలం ప్రభాకరాచార్యులు విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వార్డులో.. పారిశుధ్య నిర్వహణ పత్తా లేదని వాపోయారు. కనీసం ఎటువంటి జ్వరాలు వచ్చాయో తెలుసుకోవడానికి వైద్యులు రాకపోవడం శోచనీయమన్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు పిచికారీ చేయాలని, మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

బైక్ ఢీ.. మహిళకు గాయాలు

శంకరపట్నం: కేశవపట్నంలో ఆదివారం రాత్రి బైక్ ఢీకొని కల్లూరి కొంరమ్మకు(60) తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. కేశవపట్నంకు చెందిన కొంరమ్మ కాలినడకన వెళ్తుండగా బైక్ ఢీకొంది. వెంటనే ఆమెను 108 వాహనంలో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

విలువలు.. క్రమశిక్షణ లక్ష్యంగా..

- యువతలో మార్పు తీసుకువస్తున్న ఎన్‌సీసీ
- కిట్స్‌లో ప్రారంభమైన శిక్షణ శిబిరం



సింగాపూర్ కిట్స్ కళాశాలలో ఎన్‌సీసీ కెడెట్ల శిక్షణ

హుజూరాబాద్‌రూరల్: యువతకు క్రమశిక్షణతోపాటు వారి జీవన విధానంలో మంచి మార్పులు తీసుకొస్తున్న సంస్థల్లో ఎన్‌సీసీది ప్రముఖ స్థానం. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయభావం, ధైర్య సాహసాలు పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటైంది. విద్యార్థులను భవిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిద్ధం చేస్తున్న ఎన్‌సీసీ శిక్షణకు వేదికగా మారింది హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల. ఎన్‌సీసీ శిక్షణను తీసుకునేందుకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు హాజరవుతుండగా వారికి శిబిరంలో వివిధ అంశాలపై ఎన్‌సీసీ అధికారులు శిక్షణ ఇవ్వనున్నారు.

ప్రారంభమైన ఎన్‌సీసీ శిక్షణ శిబిరం

శిక్షణలో మార్చ్‌పాస్ట్, తుపాకీ ఫైరింగ్, పరుగు, ఆలోచనా ధోరణి, పరుగు పందెం, అనర్గళంగా మాట్లాడటం, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, ఆలోచనా దృక్పథం, క్రమశిక్షణ, నృత్యం, పాటలు, ఉపన్యాసం, ఇంటర్వ్యూ, పాఠ్యాంశాన్ని పూర్తి చేసి తిరిగి చెప్పడం, సమయపాలన, డెడికేషన్, సృజనాత్మక ఆలోచన, స్పిరిట్, మ్యాప్ రీడింగ్, ఫ్లాగ్ ఏరియా, సైనిపింగ్, ఎత్తున గుట్టలు, ఆహార పదార్థాలు, పరిసరాల పరిశుభ్రత, నీటి ప్రవాహం ఉన్న చోట దారిమళ్లించి వెళ్లడం, ఆయా ప్రాంతాల్లో జీవనం గడుపుతున్న ప్రజల స్థితిగతులు, ఆచార సంప్రదాయాలను తెలుసుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

ఎన్‌సీసీతోనే ఎన్నో అవకాశాలు

కిట్స్ కళాశాలలో 9వ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ఎన్నో అవకాశాలున్నాయి. ఎన్‌సీసీ ధ్రువీకరణ పత్రాలు పొందిన వారికి సైనిక రంగంలో అవకాశాలు ఉంటాయి. సీ సర్టిఫికెట్ పొంది ఉంటే కొచ్చిలోని నౌకాయాన అకాడమిలో ప్రవేశానికి అవకాశం ఉంటుంది. వైమానిక దళంలో సీ ధ్రువపత్రంతో 10 శాతం రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుంది. పారామిలటరీలో ఎన్‌సీసీ ఏ,బీ, సీ ధ్రువపత్రాలు కలిగిన అభ్యర్థులకు పది మార్కులు అదనంగా ఇస్తారు. ఇంజనీరింగ్, మెడికల్ తదితర విద్యా అవకాశాలకు ఎన్‌సీసీ ద్వారా రెండు నుంచి నాలుగు శాతం రిజర్వేషన్ పొందే అవకాశం ఉంది.

పర్యవేక్షణ.. నిర్వహణ..

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచి ఎన్‌సీసీ శిక్షణ తీసుకునేందుకు సుమారు 500 మంది విద్యార్థులు రాగా ఎన్‌సీసీ శిక్షణకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న కిట్స్ కళాశాల నుంచి ఎన్‌సీసీ అధికారులు శిక్షణ ఇవ్వనున్నారు. 9వ బెటాలియన్ ఎన్‌సీసీ కామెడింగ్ ఆఫీసర్ కార్నల్ డానియల్ లైటిజమ్ పర్యవేక్షణలో శిక్షణ జరగనుంది. అలాగే కిట్స్ కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ కల్లెం రవీంద్రబాబు సారథ్యంలో ఎన్‌సీసీ శిక్షణ జరగనుంది. ఎన్‌సీసీ ముఖ్య అధికారుల పర్యవేక్షణలో ఎన్‌సీసీ శిక్షణ పకడ్బందీగా జరగనుంది.

రక్షణ రంగంలో చేరుతా



రక్షణ రంగంలో చేరాలనుకునే లక్ష్యంతో ఎన్‌సీసీలో చేరాను. ఇక్కడ ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నాను. సైనికుడికి ఇచ్చే శిక్షణను ముందస్తుగా ఇక్కడ తీసుకుంటున్న. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉంటే రక్షణ రంగంలో చేరే వారికి రిజర్వేషన్ కూడా ఉంటుంది. ఇది ఎంతో ఉపయోగపడుతుంది. – ప్రణయ్‌కుమార్, కెడెట్

క్రమశిక్షణ అలవడుతోంది



ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ అలవడుతోంది. సమయపాలన, కఠోర శిక్షణ ద్వారా శారీరక ధృడత్వం పెంపొందుతుంది. ఇది ఆరోగ్యానికి ఉపకరిస్తోంది. ఎన్‌సీసీ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేసే అవకాశం లభిస్తుంది. అలాగే ప్రజల జీవన ప్రమాణాలు, సంప్రదాయాలు తెలుసుకోవచ్చు. – భూమిక, కెడెట్

ఎన్‌సీసీ శిక్షణ ఎంతో మేలు



ఎన్‌సీసీతో ధైర్యసహసాలతో పాటు సామాజిక అంశాలు, క్రమశిక్షణ అలవడుతాయి. ఇంటర్ గ్రూప్ కాంపిటిషన్ బాధ్యులుగా వ్యవహరించడం , వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం, ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవ, పరిసరాల శుభ్రతపై అవగాహన ఉంటుంది. – కల్లెం రవీంద్రబాబు, ఎన్‌సీసీ అధికారి, కిట్స్ కళాశాల

ఇంటర్నెట్ సెంటర్ ప్రారంభం



ఇంటర్‌నెట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆదివారం ఇంటర్నెట్ సెంటర్‌ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యువత సమయం వృథా చేయకుండా స్వయంశక్తితో ఎదగాలని, ఆసక్తి ఉన్నరంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బస్వయ్య, మాజీసర్పంచ్ గొడిశాల రాజకొంరయ్య, నిర్వాహకుడు సుదర్శన్ తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న బాల్యమిత్రులు

చొప్పదండి: పదోతరగతి వరకు కలిసి చదివి అకాల మృతిచెందిన కట్ట పవన్ కుమార్ కుటుంబానికి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1990–91 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు రూ.93 వేలు అందించారు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు నగదు ఇచ్చి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దండె సత్యానందం, మొల్కూరి రమేశ్, పైడ మహేశ్, రమేశ్, పిట్టల రఘు, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను బదిలీ చేయండి



విద్యార్థులతో మాట్లాడుతున్న సుంకె రవిశంకర్

గంగాధర(చొప్పదండి): గురుకుల విద్యాలయంలో అన్నీ సమస్యలే పరిష్కరించండని ప్రిన్సిపాల్‌కు చెప్పుకుంటే.. మీ అయ్యవ్వకు చెప్పి సరిచేయమని చెప్పండంటుంది.. ఎక్కువసార్లు అడిగితే మనుసులో పెట్టుకొని వేధింపులకు గురి చేస్తోంది.. ప్రిన్సిపాల్‌ను వెంటనే బదిలీ చేయాలని గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయం బాలికలు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మొర పెట్టుకున్నారు. ఆదివారం రవిశంకర్ స్థానిక నాయకులతో కలిసి గురుకుల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. గురుకులంలో 600 మంది విద్యార్థులుంటే ఏడు వాష్‌రూంలు, ఏడు బాత్‌రూంలు మాత్రమే ఉన్నాయని, ఉదయం 3 గంటలకు లేచినా అందరం స్నానాలు చేయడం లేదన్నారు. ఒకే బోరు ఉండి నీరు సరిపోవడం లేదని, మినరల్ వాటర్ ప్లాంటు పని చేయడం లేదని, గదులు సరిపోవడం లేదని, భవనం కిటికీలకు తలుపుల్లేవని పేర్కొన్నారు. పాముల భయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని, ప్రిన్సిపాల్‌ను వెంటనే బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గూడ్స్ డ్రైవర్స్ అసోషియేషన్

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ గ్రామం గూడ్స్ డ్రైవర్స్ అసోషియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా బొల్లం సంపత్, ఉపాధ్యక్షులుగా ఉండుంటి అబ్రహాం లింకన్, కూన అనిల్, అనుమాండ్ల అశోక్, గౌరవ అధ్యక్షుడిగా దామెర నాగరాజు, కోశాధికారులుగా మచ్చ మహేశ్, కుక్కల రమేశ్, ప్రచార కార్యదర్శిగా ముద్ద అజయ్, ముఖ్య సలహాదారులుగా మిల్కూరి రవి, తాళ్లపల్లి లక్ష్మణ్, మడిగల శ్రీకాంత్, చిలుముల దిలీప్, ఇరుకుల్ల సంతోశ్, జాగిరి శివరాజ్ ఎన్నికయ్యారు.

సంక్షిప్త వార్తలు

● పరామర్శ

హుజూరాబాద్‌రూరల్: పట్టణం, మండలంలోని ధర్మరాజుపల్లి, ఇప్పలనర్సింగాపూర్‌లో వివిధ కారణాలతో మృతిచెందినవారి కుటుంబాలను ఆదివారం రాత్రి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజు, నాయకులు తదితరులు ఉన్నారు.

● ఇళ్లపై జాతీయ జెండా ఎగరేయాలి

హుజూరాబాద్: హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కార్యక్రమ కోఆర్డినేటర్లు ప్రభాకర్, వెంకటేశ్ కోరారు. ఆదివారం పట్టణంలోని స్వామి వివేకానంద, అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలను శుద్ధి చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి రాజు తదితరులున్నారు.

మానకొండూర్: మండలంలోని కొండపల్కల, ముంజంపల్లి గ్రామాల్లో బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కోర్డినేటర్ అప్పని తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం శుద్ధి చేసి పూలమాలలు వేసి నినాదాలు చేశారు.

శంకరపట్నం: హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా కేశవపట్నం,కరీంపేట, మొలంగూర్, ధర్మారం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను బీజేపీ నాయకులు శుద్ధి చేసి పూలమాల వేశారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

● 'సీఎం టూర్‌ను విమర్శించొద్దు'

ఇల్లందకుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా టూర్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకుడు గడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎంపై విమర్శలు మానుకోవాలని హితవుపలికారు.

వీణవంక: సీఎం రేవంత్‌రెడ్డి పెట్టుబడుల కోసం అమెరికా వెళ్తే లేనిపోని ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్‌హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో మట్లాడారు. బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు.

● రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ గ్రామంలో భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన బోనాద్రి స్వామి, ఓదేల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన రేవెల్లి కుమార్ 14 క్వింటాళ్లకుపైగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఓ చోట నిల్వ చేసి తరలిస్తుండగా పట్టుకున్నామని, పోలీస్ స్టేషన్‌కు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని రేషన్ డీలర్ నుంచి 25 క్వింటాళ్ల బియ్యాన్ని ఇల్లందకుంటకు చెందిన లోకిని అశోక్ ఆటో ట్రాలీలో ఆదివారం రాత్రి తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు పోలీసులు పట్టుకొని ఇరువురిపైకేసు నమోదు చేశామన్నారు.

● ఇసుక ట్రాక్టర్..

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివేక్ తెలిపారు. వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుండారపు కుమారస్వామి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తున్న క్రమంలో జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామం వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు.

మంద కృష్ణ మాదిగ ర్యాలీ విజయవంతం చేయాలి

హుజూరాబాద్: ఈ నెల 13న హైదరాబాద్‌కు చేరుకోనున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రాంచంద్రం మాదిగ అన్నారు. పట్టణంలో ఆదివారం మాట్లాడారు. ముప్పై ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేశారని, సుప్రీంకోర్టు ద్వారా చారిత్రాత్మక విజ యం సాధించి ఢిల్లీ నుంచి వస్తున్న ర్యాలీలో పాల్గొనడానికి యువకులు, మహిళలు, ఉద్యోగులు, వి ద్యార్థులు, డప్పు కళాకారులతోపాటు మాదిగ జాతి ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వసంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ మాజీ చైర్మన్ సమ్మయ్య, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి మల్లయ్య, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ప్రభాకర్, నాయకులు జీవన్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు'



శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: పార్టీ మారుతారని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఖండించారు. బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదని, నిరాధార వార్తలను పార్టీ కార్యకర్తలు నమ్మొద్దన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్‌కు బలమైన క్యాడర్ ఉందని, గౌరవెల్లి సాగునీటి ప్రాజెక్టు మంజూరు ఘనత బీఆర్ఎస్‌దేనని, 1.4 టీఎంసీల ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ 8.23 టీఎంసీలకు పెంచారని గుర్తు చేశారు. కాళేశ్వరం నీటితో ప్రాజెక్టును నింపేందుకు ట్రయల్ రన్ చేసిన ఘనత మాజీ సీఎం, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కే దక్కుతుందన్నారు. పూర్తయిన ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరాఫరా బంద్

మానకొండూర్: నేషనల్ హైవే విస్తరణలో భాగంగా మండలంలోని చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరాఫరా నిలిపివేయనున్నామని చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ మెరుగు రమేశ్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..

12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్‌పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్హర్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్హర్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్హర్షా	23.18 గంటలకు
12592:	యాశవంతపూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు

జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్–సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్హర్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్హర్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్‌పూర్ టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్(మంగళ, శుక్రవారాలు)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్హర్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యాశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు



మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామం నుంచి పొరండ్ల మీదుగా తిమ్మాపూర్ వరకు చాలా మంది వాహనదారులు ప్రయాణం చేస్తుంటారు. ఈ దారి గుండా వెళ్తే దూరభారం తగ్గుతుంది. కానీ చెంజర్ల శివారు నుంచి పొరండ్ల వరకూ మట్టి రోడ్డు వర్షాల కారణంగా గుంతలమయంగా తయారైంది. వాహనదారులే కాకుండా అటుగా పంట పొలాల వద్దకు వెళ్లే రైతులు రోడ్డుపై వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కనీసం గుంతల్లో మొరం పోయించాలి. – బూస అఖిల్, మానకొండూర్

వాట్సప్ చేయండి.. మా ఫోన్ నంబర్ : 87901 44227

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర్ నాన్ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

లోకల్ వాయిస్

అన్నిడిపోల ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలి



రామడుగు: వెదిర బస్టాండ్ వద్ద కొన్ని డిపోలకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులను మాత్రమే ఆపడంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. ఆర్టీసీ అధికారులు కరీంనగర్–నిజామాబాద్ రూట్‌లో నడిచే అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులకు వెదిర స్టేజీ వద్ద స్టాఫ్ ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుంది. సంబంధిత అధికారులు ఆలోచన చేయాలని కోరుతున్నాం. – భైరగోని తిర్మల్‌గౌడ్, వెదిర, రామడుగు

జమ్మికుంట గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా కిషన్‌రావు



కిషన్‌రావు

జమ్మికుంట: పట్టణంలోని అబాది జమ్మికుంటలోని గంగపుత్ర భవనంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట గంగపుత్ర సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా రావులపల్లి కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కరంకొండ ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా దేశబోయిన మురళి, మద్దెర పెద్దరాజు, సూద రమేశ్, వేణుమాధవ్, సంయుక్త కార్యదర్శులుగా సదానందం, శ్రీనివాస్, కోశాధికారిగా సురేశ్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా సదానందం, కార్యవర్గ సభ్యులుగా భూమయ్య, మద్దెర్ల చిన్న రాజు, ముద్రగడ శివకుమార్, పాక నారాయణ స్వామి, కరంకొండ మహేందర్, స్వామి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.